TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 65 | మంగళవారం 22-10-2024 | పేజీలు : 5 | వెల :4/-

**హైదరాబాద్:** ప్రజలు సురక్షితంగా ఉన్నరంటే పోలీసులే కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు. తెలంగాణలో ఉద్యోగ, ఉపాధి కల్పించాలంటే శాంతి భద్రతలు కీలకంగా మారాయని, శాంతిభద్రతలు లేని రాష్ట్రంలో కంపెనీలు పెట్టుబడులు పెట్టయని తెలియజేశారు. సిఎం రేవంత్‌కు డిజిపి జితేందర్ స్వాగతం పలికారు. గోషామహల్ పోలీస్ స్టేడియంలో జరిగిన పోలీసుల అమరవీరుల దినోత్సవం కార్యక్రమంలో రేవంత్ పాల్గొన్నారు. పోలీసు అమరులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు. పోలీసుల అమరుల కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## సైబర్ నేరాలు పోలీస్ వ్యవస్థకు

# సవాలుగా మారాయి

- తెలంగాణ పోలీసులపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- వీరమరణం పొందిన పోలీసుల కుటుంబాలకు రూ.1కోటి నష్టపరిహారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన
- ఎస్ఐ, సీఐ స్థాయి అధికారికి రూ. 1.25 కోట్ల పరిహారం
- డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలు వీరమరణం పొందితే రూ. 1.50కోట్లు
- ఐపీఎస్‌లకు రూ.2కోట్లు పరిహారంగా ఇస్తామన్న సీఎం




.రాష్ట్రాన్ని కాపాడేందుకు ఎంతో మంది పోలీసులు అమరులయ్యారని గుర్తు చేశారు. పోలీస్ సంక్షేమానికి ఏటా 20 కోట్లు ఇస్తున్నామని, సమాజానికి సేవ చేసేందుకే పోలీసు శాఖలోకి ఉన్నత విద్యావంతులు వస్తున్నారని ఆయన ప్రశంసించారు. సైబర్ నేరాలు పోలీస్ వ్యవస్థకు సవాలుగా మారాయని, సైబర్ క్రైమ్స్ ట్రేస్‌లో తెలంగాణ పోలీసులు ముందున్నారని కొనియాడారు. సైబర్ క్రైమ్స్‌లో మన విధానాన్ని కేంద్రం మెచ్చుకుందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎఐ టెక్నాలజీతోనే ట్రాఫిక్ ఉల్లంఘనలను కట్టడి చేయాలని, ప్రజలను రెచ్చగొట్టేందుకు ఆలయాలపై దాడులు చేస్తున్నారని, ముత్యాలమ్మ ఆలయ ఘటనపై కఠిన చర్యలు తీసుకున్నామని రేవంత్ తెలిపారు. శాంతిభద్రతలను ఎవ్వరూ చేతిల్లోకి తీసుకొవద్దని, క్రిమినల్స్ తో పోలీసులు కఠినంగా ఉండాలని, బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలని ఆయన సూచించారు.
పదేళ్లలో

మిగతా 2లో

## సీఎంగా ఉన్న ప్రతిసారీ పోలీసు వ్యవస్థను

# పటిష్ఠపరిచే అనేక చర్యలు

- విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- -అన్ని శాఖల కంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని వ్యాఖ్య
- -దేశంలోనే ఏపీ పోలీస్‌కు ప్రత్యేక బ్రాండ్ ఉందన్న చంద్రబాబు
- -ప్రజల ఆస్తులు, ప్రాణాలు కాపాడేందుకుల పోలీసులు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని ప్రశంస



**విజయవాడ :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... అన్ని శాఖల కంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని అన్నారు. దేశంలోనే ఏపీ పోలీస్‌కు ప్రత్యేక బ్రాండ్ ఉందన్న చంద్రబాబు.. తాను సీఎంగా ఉన్న ప్రతిసారీ పోలీసు వ్యవస్థను పటిష్ఠపరిచే అనేక చర్యలు చేపట్టానని తెలిపారు. ఏ ప్రగతికైనా పోలీసులే కీలకమని చెప్పారు. ప్రజల ఆస్తులు, ప్రాణాలు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ఇలా ప్రజాసేవ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. పోలీసుల సంక్షేమం కూటమి ప్రభుత్వం బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించామన్నారు. 2014-2019లో పోలీసు శాఖకు రూ.600 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. పోలీసు కార్యాలయాల మరమ్మతులు, నిర్వహణకు రూ.60 కోట్లు, కొత్తగా వాహనాల కోసం రూ.150 కోట్లు, ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్ కొనుగోలుకు రూ.27 కోట్లు, పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి చెప్పారు. విశాఖలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించామన్నారు. కమ్యూనికేషన్ పరికరాల కోసం రూ.20 కోట్లు పెండింగ్ పెడితే వాటినీ చెల్లించామన్న సీఎం... దిశ పేరుతో వాహనాలకు రూ.16 కోట్లు పెండింగ్ పెడితే వాటిని కూడా చెల్లించినట్టు వివరించారు. త్వరలోనే పోలీస్ కానిస్టేబుళ్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు ఏపీ సీఎం చంద్రబాబు. విజయవాడలో జరిగిన పోలీస్ పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవంలో పాల్గొన్న ఆయన.. అమర వీరుల ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ.. నివాళులు అర్పిస్తున్నానన్నారు. పోలీసు అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకునేందుకే ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21న ఈ ప్రత్యేక దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు చంద్రబాబు.పోలీసులు విధి నిర్వహణలో రాజీ పడకుండా ఉన్న సందర్భంలో.. ఒక్కోసారి ప్రాణాలు

మిగతా 2లో

# పినిపె శ్రీకాంత్ ను పోలీసులు అరెస్ట్ చేశారు



-నారా లోకేశ్

-దుర్గాప్రసాద్ హత్య కేసులో శ్రీకాంత్ ను అరెస్ట్ చేశారన్న లోకేశ్

వైసీపీ ప్రభుత్వం హింస సంస్కృతిని పోషించిందని విమర్శ
శ్రీకాంత్ ను మధురైలో అరెస్ట్ చేసిన ఏపీ పోలీసులు

దళిత యువకుడు దుర్గాప్రసాద్ హత్య కేసులో పినిపె శ్రీకాంత్, వడ్డి ధర్మేశ్ ను పోలీసులు అరెస్ట్ చేశారని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దుర్గాప్రసాద్ కు వస్తున్న ఆదరణను చూసి ఓర్చుకోలేక హత్య చేశారని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వం హింస సంస్కృతిని పెంచి పోషించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో దుర్గాప్రసాద్ కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసిందని చెప్పారు. కోనసీమ జిల్లా అయినవిల్లిలో 2022 జూన్ 6న దుర్గాప్రసాద్ ను హత్య చేశారు. ఈ కేసుకు సంబంధించి వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వడ్డి ధర్మేశ్ ను గత నెల 18న అరెస్ట్ చేశారు. ఈరోజు శ్రీకాంత్ ను తమిళనాడులోని మధురైలో అదుపులోకి తీసుకున్నారు. ట్రాన్సిట్ వారెంట్ పై ఆయనను ఏపీకి తీసుకొస్తున్నారు. శ్రీకాంత్ మాజీ మంత్రి పినిపె విశ్వరూప్ కుమారుడు అనే సంగతి తెలిసిందే. మరోవైపు, ఈ కేసులో మరో నలుగురు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## మెరుగైన విద్యుత్ సేవలకు

# ప్రత్యేక వాహనాలు

**హైదరాబాద్:** మహా నగరంలో విద్యుత్ అత్యవసర సేవల పునరుద్ధరణ కోసం సెంట్రల్ బ్రేక్ డౌన్ పటిష్టం చేశామని, ఇందు కోసం విద్యుత్ అంబులెన్స్‌లను ప్రారంభించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఈ వాహనాలను ఆయన ప్రారంభించారు.



అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని రీతిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిచేందుకు అంబులెన్స్ తరహాలో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. హైదరాబాద్ మహా నగరంలో విద్యుత్ సరఫరా లో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే వెను వెంటనే పునరుద్ధరించేందుకు అంబులెన్స్ తరహాలో సెంట్రల్ బ్రేక్ డౌన్ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. ఇవి 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వినియోగదారులు 1912 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేస్తే వెంటనే

మిగతా 2లో

# తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ వాయిదాకు సుప్రీంకోర్టు

-గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకోలేమన్న కోర్టు

-మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు త్రిసభ్య ధర్మాసనం నిరాకరణ




**హైదరాబాద్ :**తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇవాళ్టి నుంచి పరీక్షలు జరుగుతున్న దశలో, ఇప్పటికే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకుంటున్న వేళ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకోలేమని అత్యున్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సైతం త్రిసభ్య ధర్మాసనం నిరాకరించింది. ఈ సందర్భంగా మెయిన్స్ పరీక్షల నిర్వహణలో హైకోర్టు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని కోర్టు గుర్తు చేసింది. నవంబర్ 20లోగా విచారణ పూర్తి చేయాలని హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇక ఇవాళ్టి నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. గడిచిన కొన్నిరోజులుగా పరీక్షలు వాయిదా వేయాలంటూ అభ్యర్థులు నిరసన చేపడుతున్న నేపథ్యంలో ఎగ్జామ్ సెంటర్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గుర్ల డయేరియా

# బాధితులకు పవన్ పరామర్శ

- గుర్ల డయేరియా బాధితులకు పవన్ పరామర్శ ..
- బాధితులకు అండగా ఉంటామని భరోసా మెరుగైన వైద్య సేవలకు ఆదేశం
- పవన్ చూసేందుకు వేలాదిమంది అభిమానులు రాక వారిని నియంత్రించలేక పోలీసుల అవస్థలు
- హాస్పటల్ లోకి ఫాన్స్ చొచ్చుకురావడంతో అసహనం
- అర్ధంతరంగా ముగిసిన పవన్ పరామర్శ పర్యటన



విజయనగరం జిల్లా గుర్లలో నేడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. స్థానిక పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను ఆయన పరామర్శించారు. వ్యాధి వ్యాప్తి, కారణాలపై అధికారులను ఆరా తీశారు. అనంతరం మూడు కుటుంబాలతోనే ఆయన మాట్లాడారు. బాధితులకు సరైన వైద్య సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే డయేరియాతో మరణించిన కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కాగా, పవన్ వస్తున్న విషయం తెలుసుకున్న అభిమానులు వేల సంఖ్యలో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వద్దకు చేరుకున్నారు.. ఒక్కసారిగా అంతమంది రావడంతో వారిని నియంత్రించడం పోలీసుల తరం కాలేదు.. దీంతో పవన్ ను త్వరగా అక్కడ నుంచి వెళ్లవలసిందిగా అభ్యర్థించారు.. అభిమానులు హాస్పటల్ లోకి సైతం చొచ్చుకురావడంతో అయన అర్ధంతరంగా బాధిత పరామర్శను ఆపివేసి మరో కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు.

## పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

### బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 21 :**ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

### - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 21 :**ప్రజావాని సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ మునిసిపల్ కార్యాలయం ఎదురుగా సిపిఐ ఆధ్వర్యంలో గత ప్రజవానిలో ఇచ్చిన సమస్యను పరిష్కరించలేదని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గిరినగర్ 127 డివిజన్లో రోడ్డు పైకి అలాగే ఇతరుల స్థలంలోకి షెడ్ లు వేశారని,వాటిని వెంటనే తొలగించాలని వారం క్రితం పిర్యాదు చేసినప్పటికి నేటికీ అధికారులు నేడు,రేపు అంటూ తాత్సరం చెయ్యడం సిగ్గుచేటని,నిర్లక్ష్యం వీడి వెంటనే తొలగించాలని లేనిపక్షంలో కదిలేది లేదని హెచ్చరించారు.డిప్యూటీ కమిషనర్ నర్సింహులు స్పందించి సోమవారం తీసివేస్తా మని చెప్పడం జరిగింది.ఒకవేళ తీసివేయ్యకపోతే తిరిగి ధర్నా నిర్వహిస్తామని చెప్పి ధర్నాను విరమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యథితిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ హాజరుకాగా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్, మండల కార్యవర్గ సభ్యులు సదానంద్,కృష్ణ, శ్రీనివాస్, సహాదేవ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నర్సయ్య, మండల పార్ట్ నాయకులు బాబు, ఇమామ్, యకుబ్ , చారీ,నాగప్ప, సుంకిరెడ్డి, శ్రీనివాస్, ముసలయ్య,రవి,రాములు,యాదయ్య,బాలరాజ్, నర్సిరెడ్డి, బుచ్చిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మణ్,అంజయ్య లు మద్దతు తెలపడం జరిగింది.

## జూరాలకు పెరుగుతున్న వరద



**నారాయణ పేట ( మన వెలుగు ) అక్టోబర్ 21 :**ఉమ్మడి నారాయణ పేట జిల్లా జూరాల ప్రాజెక్టు కు వరద ప్రవాహం క్రమంగా పెరుగు తుంది, ఎగువ కర్ణాటక రాష్ట్రము లొ కురిసిన వర్షాలకు ప్రాజెక్టు కు ఇంఫ్లో పెరుగుతుంది,ఈ సాయంత్రం అందిన సమాచారం ప్రకారం 1.20 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుంది అని అధికారులు తెలియజేశారు, జల విద్యుదుత్పత్తి ద్వారా 33వేల క్యూసెక్కుల నీరు క్రిందికి వదులు తున్నారు,కృష్ణ పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా అటు కర్ణాటక ప్రాజెక్టు లకు ఇటు జూరాల కు ఇంఫ్లో పెరుగు తున్నందుకు రైతుల నుండి హర్షతిరేకాలు వ్యక్తమహుతున్నాయి.

## ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 21 :**ప్రజావాణి సందర్భంగా సోమవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సోమ వారం నిర్వహించిన ప్రజావాణి లో 93 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ శ్యామల దేవి లకు విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులకు ఇస్తూ దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు ప్రతీ పాఠశాలలను సందర్శించాలని, పాఠశాలలలో విద్యార్థుల హాజరు, మెనూ ప్రకారం భోజనం, వసతుల పై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత సమాజమే పోలీసులు లక్ష్యం








### - పటిష్టమైన శాంతి భద్రతలతోనే అభివృద్ధి సాధ్యం
### - విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
### - అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి
### - పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శ

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 21 :**విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే ను జిల్లా లో ఘనంగా నిర్వహించారు. పోలీసు ప్రధాన కార్యాల యంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్, ఎస్పీ గారు, పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం. ఈ సమాజం కోరుకునేది శాంతి, స్థిరత్వం,అభివృద్ధి.పోలీస్ శాఖ వారి త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా సమాజం లో ప్రతి ఒక్కరికి రక్షణ కల్పిస్తూ , సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీ క్షతో ,సేవాతత్పరత తో పని చేస్తుందన్నారు.విధి నిర్వహ ణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డే ను ఘనంగా నిర్వహిస్తోంది. అమర వీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్లలో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుంది.ఇందులో భాగంగా ఆన్లైన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, సాంకేతిక వినియోగం, ప్రజారక్షణ లో పోలీసుల సేవలు , ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మొదలైన విషయాలను స్కూల్ పిల్లలకు తెలియజేయడం జరుగుతుంది. విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ, రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అసాంఘిక శక్తులతో పోరాడుతూ కార్య నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పేరు పేరునా నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ తామరగి మనకు, మన సమాజానికి శాంతిని స్థిరత్వాన్ని అభివృద్ధిని అందించిన మన సోదరులకు మరో గుర్తు చేసుకుంటూ వారికీ జోహారులు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ... మనం ఈ యొక్క సొసైటీలో శాంతియుతంగా ప్రశాంతంగా జీవిస్తున్నామంటే దానికి కారకులైనటువంటి బోర్డర్స్ లో పనిచేస్తున్నటువంటి సైనికులు గాని ,సొసైటీలో 24 గంటల పనిచేస్తున్నటువంటి పోలీసు వారే కారణం. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతిభ ద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 31 వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని , ఇది అభినందనీయమని కలెక్టర్ అన్నారు. విధి నిర్వహణలో అమరులైనటువంటి వారికి వారి కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందిస్తూనే వారికి ఎల్లప్పుడూ సపోర్టుగా పోలీస్ ఆఫీసర్స్ కావచ్చు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ సందర్బంగా విధి నిర్వహణలో , నక్సల్స్ ఏరివేతలో భాగంగా జిల్లా లో అసువులు బాసిన వారిని మరోసారి గుర్తుచేసుకున్నారు. ఈ సమావేశంలో అడిష నల్ ఎస్పీ భీమ్ రావు , డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, రంగా రెడ్డి మరియు డిసిఆర్బీ, సిసిఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, , లక్ష్మీనారాయణ,రఫీక్ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు లు కిరణ్ కుమార్ రామకృష్ణ ,వేణు మరియు సిఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి,రవి, నిరంజన్ రెడ్డి, సురేష్ మరియు ఎస్ఐ లు, పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు డైరెక్టర్ల నియామకాలు



**మద్దూరు ( మన వెలుగు ) అక్టోబర్ 21 :** కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా ముది వేములు, మరియు డైరెక్టుగా లక్ష్మణ్, రవీందర్ రెడ్డి, కావాలి లక్ష్మి, మద్దూరు మండలం నుంచి ఎన్నుకున్న పడ్డ వారికి మద్దూర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, పల్లె గడ్డ తండా అధ్యక్షులు కిష్టా నాయక్, శీను, శాలువాతో సన్మానం చేయడం జరిగింది.

# రైతులకు తప్పని తిప్పలు



### - అకాల వర్షాలతో పంట నష్టం
### -సకాలంలో ఎరువులు లేక ఇబ్బందులు

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 21 :** సరైన సమయానికి రైతులకు ఎరువులు లేక ఒకేసారి మండలంలోని రైతులు రావడంతో నాలుగు గంటల నుండి ఎరువుల కోసమని క్యూ లైన్ లో నిలుచున్న మహిళలు. ఉదయం 4 గంటల నుంచి నిల్చోని కాళ్లు నొప్పులు రావడంతో రైతులు వారి పాదరక్షాలను క్యూ లైన్ లో పెట్టి పడి కాపులు కాస్తున్నారు.ఓ రైతుకు మొన్న శెనగ బ్యాగుకు 50 రూపాయలు ఎక్కువ తీసుకున్న సంగతి మీడియాకు చెప్పడంతో రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న సిబ్బంది సకాలంలో ఎరువులు రాకపోవ డానికి కారణం ఉన్న మీరు మీడియా కు చెప్పడమే అని బెదిరింపులు. రైతుల ఆవేదనను అర్థం చేసుకోని నాయకులు కరువయ్యారు ఎవరికి చెప్పుకోవాలో దిక్కులు తోచని పరిస్థితిలో ఉన్న రైతులు.

## ఎంబీబీఎస్ సీట్ సాధించిన మెట్ పల్లి యువకుడు



**మెట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 21 :** మెట్ పల్లి కి చెందిన షేక్ సాలిక్ పాషా సన్నాఫ్ షేక్ సాజిద్ పాషా తనయుడు న్యూస్ టెన్ రిపోర్టర్ నిజాంబాద్ షహీన్ కాలేజీలో నీట్ లో సత్తా చాటి ఎంబీబీఎస్ సీట్ గవర్న మెంట్ మెడికల్ కాలేజ్ సిద్ధిపేట్ లో సాధించిన సందర్భం గా మెట్ పల్లి యువకుడికి హైదరాబాద్ సియాసత్ గ్రూప్ ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ వారి మెడికో అవార్డ్ సియాసత్ గ్రూప్ ఆఫ్ హెూనాబ్లే ఎమ్మెల్సీ మరియు సియాసత్ న్యూస్ ఎడిటర్ అమీర్ అలీ ఖాన్ , ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్ లతీఫ్ ఖాన్ హైదరాబాద్ లో ఘనంగా సన్మానించి అవార్డు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సియాసత్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ మాట్లాడుతూ కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ మరియు కాలేజ్ ప్రిన్సిపాల్ లెక్చరర్స్ సియాసత్ న్యూస్ ఎడిటర్, అమీర్ అలీ ఖాన్ , ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్ లతీఫ్ ఖాన్ లు పాల్గొన్నారు



## అయోడిన్ డెఫిషియన్సీ డిజార్డర్స్ కంట్రోల్ డే



**జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 21 :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం లో అయోడిన్ డెఫిషియన్సీ డిజార్డర్స్ కంట్రోల్ డే ను పురస్కరించుకొని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎండి సమీ యుద్దీన్ అధ్యక్షతన సిబ్బందికి అవగాహన శిబిరం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం తినే ఆహారంలో ప్రతిరోజు 5 గ్రాముల అయోడైసిడ్ సాల్ట్ ఉండేటట్లు చూసుకోవాలని, లేనిపక్షంలో వాటి వలన వచ్చే దుష్ప్రభావాలకు లోను కావాల్సి ఉంటుందని సూచించారు. అయోడిన్ లోపం వలన గర్భస్రావం, మృత శిశు జననం , అసంపూర్ణ పిండ మెదడు అభివృద్ధి , తక్కువ మానసిక మరియు శారీరక పెరుగుదల, గాయిటర్ , తక్కువ ప్రజ్ఞ లబ్ధి స్థాయి అనగా బుద్ధి మాంద్యత, మరుగుజ్జు తనం, తక్కువ అభ్యసన సామర్థ్యాలు వస్తాయని అందుకే తప్పనిసరిగా ఆహారం లో అయోడిన్ వాడవలనని సూచించారు. అయోడిన్ థైరాయిడ్ గ్రంథిలో కీలకంగా వ్యవహరించి టి3,టి 4 లు మరియు థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్ లను స్రవించ డంలో తోడ్పాటు అందిస్తాయి. దీని యొక్క లోపం వలన హైపోథైరాయిడిజం మరియు హైపర్ థైరాయిడిజం వస్తుంది. కావున ప్రజలందరూ అవగాహన పెంచుకొని, అయోడిన్ లోపం వలన కలిగే దుష్ప్రభావాల నుండి కాపాడుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ఎండి సమీయుద్దీన్ , డిప్యూటీ డిఎమ్ హెచ్ హెూ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జైపాల్ రెడ్డి మరియు అర్బన్ హెల్త్ సెంటర్లలోని వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని

## ప్రారంభించిన ఎస్ఐ మధుబాబు

## పాల్గొన్న తాహసిల్దార్,ఆర్ ఐ లక్ష్మణ్



**మధిర ( మన వెలుగు ) అక్టోబర్ 21 :**పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బోనకల్ పోలీస్ శాఖ,ప్రెస్ క్లబ్ సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిభిరం కార్యక్రమాన్ని ఎస్ఐ మధుబాబు పాల్గొన్ని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,పిసిసి సభ్యుల పైడిపల్లి కిషోర్ కుమార్, మిషన్ భగీరథ డిఈ శ్రీనివాసరావు,ఆర్ఐ జి లక్ష్మణ్,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉన్న వారంతా ఎలాంటి అపోహలకు గురి కాకుండా రక్తదానం చేయవచ్చు అన్నారు.ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ ఆర్గనైజర్ ఇరుగు నవీన్ కుమార్,ప్రెస్ క్లబ్1 ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు.భవిష్యత్తులో మరిన్ని రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త నిల్వలు పెంచేందుకు కృషి చేయాలని కోరారు.రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వివిధ గ్రామాల యవతను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్య అతిథులను ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ ఆధ్వర్యం లో షీల్డ్ అందించి శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ రక్త శిబిరంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్, క్లబ్ అధ్యక్షులు దేగల వేలాద్రి,ఉపాధ్యక్షులు మందా సత్యానందం,సహయ కార్యదర్శి వెంగళ గౌతమ్,క్లబ్ గౌరవ సభ్యులు తగరం రమేష్, దారెల్లి రాకేష్ లు పాల్గొని రక్తదానం చేశారు.

## విలేకరులపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

## ఎర్రుపాలెం యాక్టివ్ ప్రెస్ క్లబ్ సభ్యులు




**మధిర ( మన వెలుగు ) అక్టోబర్ 21 :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో ఆదాబ్ పేపర్ విలేఖరి సుదర్శన్ పై ఆయుధాలతో దాడి చేసిన సంఘటన పై సోమవారం ఎర్రుపాలెం మండల కేంద్రంలో యాక్టివ్ ప్రెస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యాక్టివ్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు మేకల రమేష్ మాట్లాడుతూ,మా తోటి విలేకరిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటివి ఇంకోసారి జడక్కుండా చూసే బాధ్యత ప్రభుత్వం పై ఉందని ,దయచేసి ప్రభుత్వ పెద్దలు ఈ విషయంపై లోతైన అధ్యయనం చేసి ,దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, ఈ సందర్భంగా రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో అక్షర విజేత విలేఖరి వేల్పుల మెహంత్ బాబు,నేటి వెలుగు విలేఖరి బొబ్బిళ్ళపాటి క్రిస్టోఫర్,ప్రజా ప్రతిభ విలేకరి సకుర్తి ముత్యాలరావు,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సంస్మరణ దినోత్సవం

## సందర్భంగా క్యాండిల్ ర్యాలీ



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 21 :** అక్టోబర్ 21 అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో స్థానిక కలెక్టర్ చౌరస్తా నుండి వినాయక్ చౌక్ వరకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా మరియు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం జిల్లా పోలీసు అధికారుల తో కలిసి భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ నందు జిల్లా ప్రజలు, ఔత్సాహికులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. అమరవీరుల త్యాగాలను నినాదాలుగా చేస్తూ, స్మరించుకుంటూ ఈ ర్యాలీ కొనసాగింది.

# అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిగా తీసుకోవాలి






## - జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 21 :**-1959 చైనా దాడిలో వీర మరణం పొందిన సైనికులను స్మరించుకుంటూ అమరవీరుల దినోత్సవాన్ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్స్ జి జానకి షర్మిల పోలీస్ అమరవీరుల త్యాగం స్ఫూర్తిగా నిలుస్తుందని వారి త్యాగాలు మరవకూడదని అన్నారు. 1959 చైనా సైనికులు లడక్ సరిహద్దులో భారత సైన్యంపై దాడి చేసినప్పుడు 10 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందారు. ఈ ఘటనను గుర్తు చేసుకుంటూ, ప్రతి సంవత్సరం ఈ అమరవీరుల స్మార కార్థం దినోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంలో పోలీసు వ్యవస్థ కీలకంగా ఉంటుందని, దేశం లోపల భద్రతను కాపాడడం పోలీసుల బాధ్యతని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులు 24 గంటలూ సేవలందిస్తూ ప్రజల రక్షణలో కీలక పాత్ర పోషిస్తారని, వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అమరవీరుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేసి, వారి సంక్షేమం గురించి వివరాలు తెలుసుకున్నారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి





## -ప్రజావాణి సమావేశంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరణ

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 21 :**ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా, జిల్లా ప్రజల నుండి వచ్చిన వివిధ దరఖా స్తులను స్వీకరించారు. ప్రజలు విద్య, వైద్యం, వ్యవసా యం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, మరియు రెండు పడక గదుల ఇండ్లు వంటి అనేక సమస్యలను ప్రస్తావిం చారు.కలెక్టర్ ఈ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్క రించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరా లను అందించాలన్నారు.అనంతరం, ప్రధాన మంత్రి జన సురక్ష యోజన పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులు పిఎం విశ్వకర్మ పథకానికి అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రోత్సహించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగ్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాల చిరస్మరణీయం







## - విధి నిర్వహణలో అసువులు బాసిన ప్రతి ఒక్క పోలీసు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

## -జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు

## - ఘనంగా పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించిన అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీసు అధికారులు

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 21 :**శాంతి భద్రతల పరిరక్షణ మరియు దేశ సరిహద్దు రక్షణ కోసం విది నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో గల అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించ డం జరిగింది. ఈ అమరవీరుల స్తూపం నూతనంగా జిల్లాలో అమరులైన పోలీసుల ముఖ చిత్రాలతో ఏర్పాటు చేయడం తెలంగాణలోనే ప్రథమంగా ఉండటం విశేషం. స్తూపం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు, కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, రెండవ బెటాలియన్ కమాండెంట్ నితికా పంత్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్ , ఇతర శాఖల ఉన్నతా ధికారులు పోలీసు ఉన్నతాధికారులు ముఖ్యంగా అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి పుష్పగు చ్ఛాలతో స్తూపం వద్ద నివాళులర్పించడం జరిగింది. జిల్లా పోలీసు యంత్రాంగం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే సందర్భంగా భారీ ఏర్పాట్ల మధ్య అమరవీరులను మనస్ఫూర్తిగా స్మరించుకోవడం జరిగింది. దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం, దేశ రక్షణలో విధి నిర్వహ ణమే ముఖ్యంగా అసువులు బాసిన 214 మంది పోలీసు సిబ్బంది, అధికారుల పేర్లను అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేందర్రావు చదువుతూ స్మరించుకోవడం జరిగింది. మొదటగా ఉన్నతాధికారులు అందరూ కలిసి స్తూపం వద్ద జ్యోతి వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాయుధ పోలీసులు అమరవీరులకు సలామి శస్త్ర ద్వారా గౌరవ వందనాన్ని సమర్పించి, ఆయుధాలను తలకిందులుగా చేసి శోక్ శస్త్ర ద్వారా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా పోలీసు యంత్రాంగం అధికారులు కలిసి స్థానిక కలెక్టర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీని నిర్వహిం చడం జరిగింది. తదుపరి అమరవీరుల కుటుంబ సభ్యుల తో మాట్లాడి ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించే దిశగా జిల్లా పరిపాలన మరియు పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తాందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్ మాట్లాడు తూ తమ కుటుంబ సభ్యులను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో ఒక పోలీసు వ్యవస్థనే ఇతరుల కోసం ప్రాణాలను సైతం అర్పిస్తుందని తెలియజేశారు. పోలీసు లు నిస్వార్థమైన సేవలను అందిస్తారని వారికి ప్రతి ఒక్కరూ సహకరిస్తూ నేర నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి సంవత్సరం అమరవీరులను స్మరించుకుంటూ వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయాలని వారి కుటుంబ సభ్యులను సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలని తెలియజేశారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరఫున ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ మాట్లాడుతూ అక్టోబర్ 21న ప్రతి సంవత్సరం జరుపుకునే అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) 65 సంవత్సరాల క్రితం ను లడక్ సమీపంలో భారత సరిహద్దుల్లో పహారకాస్తున్న మన పోలీసు సిబ్బందిపై చైనీయులు దాడి చేశారని, ఈ ప్రదేశాన్ని హాట్ స్ప్రింగ్ గా పేర్కొంటారని,1959 అక్టోబర్ 21న ఆ సమయంలో విది నిర్వహణలో వీరోచితంగా పోరాడి చేయనీయుల చేతులు అసువులు బాసిన పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్ల వీరమరణం సందర్భంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా ఫ్లాగ్ డే దినోత్సవాన్ని అమరవీరుల ను స్మరించుకుంటూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వారి సంస్మరణ ఆదిలాబాద్ జిల్లా నందు పది రోజులపాటు ప్రజా హిత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా నార్త్ తెలంగాణ లోని ఆదిలాబాద్ జిల్లాలో పోలీసులు సంఘవిద్రోహశక్తులతో పోరాడి చిరస్మరణీయులైన విషయం గుర్తు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు 50 మంది పోలీసు అధికారులు సిబ్బంది సంఘవిద్రోహశక్తులతో ప్రాణాలను కోల్పోయారని తెలిపారు ఈ సంవత్సరం నార్నూరు మండలంలో గ్రేహౌండ్స్ పోలీసు ఆడే ప్రవీణ్ ప్రాణాలను కోల్పోయిన విషయం తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది యొక్క కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తూ ఎలాంటి అవసరాలైన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించా లని సూచించారు. అసువులు బాసిన పోలీసు ప్రతి ఒక్కరి స్ఫూర్తి బాటలో జిల్లా పోలీసు యంత్రాంగం కొనసాగు తుందని తెలియజేశారు. జిల్లాలోని అమరవీరులను, వారి త్యాగాలను స్మరించడానికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జిల్లా హెడ్ క్వార్టర్స్ నందు వారి ముఖ చిత్రాలతో అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.విచ్చేసిన ముఖ్య అతిథులు, పోలీసు అధికారులు సిబ్బంది అందరూ కలిసి అమరవీరులను స్మరించుకుంటూ భారీ ఎత్తున ర్యాలీని నిర్వహించి నివాళులర్పించడం జరిగింది. ఈ ర్యాలీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి ప్రారంభమై కలెక్టర్ చౌరస్తానందు ముగిసింది. ఈ ర్యాలీని జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రెండవ బెటాలియన్ కమాండెంట్, ఎమ్మెల్యేలు అధికారులు కలిసి ప్రారంభించి, పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు అదనపు ఎస్పి ఆపరేషన్ బి సురేందర్ రావు,డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, డి సురేందర్ రెడ్డి, ఇతర శాఖల ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 11 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ రాజీనామా




**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 21 :**తెలంగాణ విద్య కమిషన్ సభ్యురాలిగా నియమితురాలు అయిన కందాడి జ్యోత్స్నా శివ రెడ్డి కొంపల్లి 11 వ వార్డ్ మునిసిపల్ కౌన్సిలర్గా రాజీనామా చేశారు , రాజీనామా పత్రాన్ని కొంపల్లి మున్సిపల్ కమీషనర్ కు కార్యాలయం లో అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలుగా నియామితులు అయిన కందాడి జ్యోత్స్నా శివ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ శ్రీశైలం యాదవ్ , కమీషనర్ కే శ్రీహరి , మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ . సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు జమ్మి దేవేందర్,తోటి కౌన్సిలర్లు సరితా–శివకుమార్ .సువర్ణ–కృష్ణసాగర్ .రవీందర్ యాదవ్ .కాంగ్రెస్ పార్టీ నాయకులు జయభేరి గోపాల్ రెడ్డి . మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్ రెడ్డి .శ్రీనివాస్ ఆశోక్ రెడ్డి . అపర్ణ గోపాల్ రెడ్డి .సురేందర్ రెడ్డి .అంజి.శ్రీనివాస్ .కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణుల సేవాభాగ్యం

లరాధాకృష్ణులు వేర్వేరు కాదని, శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన 'హ్లాదినీ శక్తి' స్వరూపమే ఆమె అని 'శ్రీ చైతన్య చరితామృతం' వెల్లడించింది. సుమారు 5,000 సంవత్సరాల కిందట భగవంతుడు భూమ్మీద అవతరించి తన లీలలను ప్రదర్శించినప్పుడు రాధారాణి కూడా ఆవిర్భవించింది. ఒకనాడు వృషభాను మహారాజు యమునా నదీతీరాన స్నానానికి వెళ్లాడు. నదిలో ఒక బంగారు పద్మం తేలియాడుతూ వేయి సూర్యుల కాంతితో ప్రకాశిస్తూ కనిపించింది. వెంటనే నదిలోకి దిగి దాని దగ్గరకు వెళ్లగా, అందులో ఎంతో అందమైన, ప్రకాశవంతమైన ఒక పాపను చూశాడు. ఆ పాపను ఇంటికి తీసుకువచ్చి తన భార్యయైన కీర్తిదకు చూపించగా, ఆమె పరమానందభరితురాలైంది. సంతానం లేని ఆ దంపతులు ఆ పాప ను అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. కానీ, ఆ పాప ఎన్ని రోజులైనా కళ్లు తెరువకపోవటంతో వారు చాలా బాధపడ్డారు. నారదముని సలహాతో ఆమె పుట్టినరోజు సంబురాలను ఎంతో ఘనంగా ఏర్పాటుచేశారు. ఆ వేడుకలకు ఆహ్వానం పొందిన నందమహారాజు దంపతులు కూడా కృష్ణబలరాములతో కూడివచ్చారు. అప్పుడు చిన్ని కృష్ణుడు నేల మీద పాకుతూ ఆ ఉయ్యాల దగ్గరికి వెళ్లి రాధారాణిని చూడటంతోనే ఆమె కళ్ళు తెరిచింది. ఆమె తదేకంగా శ్రీ కృష్ణుడినే కొంచెం సేపు చూస్తుండి పోయింది. రాధారాణి కళ్ళు తెరుచుకోవడంతో వృషభాను, కీర్తిద దంపతుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అక్కడున్న వారంతా అది చూసి ఆనందపరవశులయ్యారు.పద్మపురాణం, పాతాళకాండలో శ్రీమతి రాధారాణి సర్వోన్నత శ్రేష్ఠ స్థానాన్ని గురించిన వివరాలున్నాయి. రాధారాణి శ్రీ కృష్ణునకు అత్యంత ప్రియతమురాలు. 'రాధాకుండం' అనే కొలను కూడా అత్యంత ప్రియమైంది. గోపికల్లో రాధయే శ్రీ కృష్ణునకు పరమ ప్రియురాలు. రాధారాణియే శ్రీకృష్ణుని పట్టమహిషి అని కూడా 'బృహత్ గౌతమీయ తంత్రం' పేర్కొన్నది. దివ్య దేవతా స్వరూపిణి అయిన రాధారాణి శ్రీకృష్ణుని అర్ధాంగి. లక్ష్ములలో ఆమెయే ప్రధానురాలు. సర్వాకర్షకుడైన భగవానుని ఆకర్షించే సమస్తాకర్షణలూ ఆమెలో ఉన్నాయి. ఆమెయే దేవదేవుని ఆది అంతరంగశక్తి. శ్రీమద్భాగవతంలో శ్రీ శుక మునీంద్రులవారు 'రాధ' అనే నామాన్ని ప్రస్తావించిన వైనం 'దశమస్కంధం'లో (10.30.28) చూస్తాం. 'అనయారాధితో నూనం భగవాన్ హరిరీశ్వరః' అనే ఈ శ్లోకంలోని 'ఆరాధితః' అనే మాట రాధారాణిని సూచించేదని శ్రీల విశ్వనాథ చక్రవర్తి ఠాకూరుల వారు తమ భాష్యరచనలో తెలిపారు. శ్రీ కృష్ణుని ఆరాధనకు ప్రతిరూపమే శ్రీమతి రాధారాణి. శ్రీ కృష్ణుని సేవించటంలోనే ఆమె ఎంతో ఆనందాన్ని పొందుతుంది. నిత్యం ఆ దేవదేవుని సేవలో నిమగ్నులై ఉండే లక్ష్మీదేవి, గోపికలకు సైతం రాధారాణియే మూలాధారం. ఈ విషయాన్ని ఆచార్య బలదేవ విద్యాభూషణుల విరచితమైన 'వేదాంత శ్యమంతకం' వెల్లడించింది.'

# ప్రజావాణి కి మెట్ పల్లి డి.ఆర్.సి.సి పంచాయతీ


## - అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి మెప్మా పీడీకి ఫిర్యాదు
## - డి.ఆర్.సి.సి పంచాయతీకి రాజకీయ రంగు
## - వివరాలు తెలుసుకున్న అడిషనల్ కలెక్టర్ ఫిర్యాదు తిరస్కరించినట్లు సమాచారం



**మెట్ పల్లి / జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 21 :**ధర్నా పేరుతో మున్సిపల్ అధికారుల పై ఒత్తిడి అధికార పార్టీ నాయకుల అండదండలతో డి ఆర్ సిసి నిర్వాహకు రాలిపై తీవ్ర ఒత్తిడి మహిళా సంఘం మాజీ అధ్యక్షురాలు ప్రస్తుత మహిళా సంఘం సభ్యురాలు కొరకు టి ఎల్ ఎఫ్ ఓబీల తీవ్ర ప్రయత్నం. వివరాల్లోకి వెళితే గతంలో నలుగురు ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులు కలసి డిఆర్సిసి తడి చెత్త పొడి చెత్త వేస్టేజ్ సేకరణ కేంద్రాన్ని మునిసిపల్ చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభించారు కొన్ని నెలలు సజావుగా నడిపిన డి.ఆర్.సి సి కేంద్రాన్ని నిర్వహణ చేస్తున్న నలుగురి మధ్య మనస్పర్తాలు రావడంతో మునిసిపల్ వారు రోజువారి వేస్టేజీ సేకరణను నిర్వహించారు కాగా ఇందిరా ప్రియదర్శిని మహిళా సంఘం అధ్యక్షురాలు కాం దేశ్ విజయ కూ 10 సంవత్సరాల నిర్వహణ అనుమతి తో పి ఆర్ సి సి కేంద్రాన్ని కేటాయించారు కే విజయ పేరుపై ఉన్న డి ఆర్ సి సి కేంద్రాన్ని తొలగించి కొన్ని నెలల క్రితం భర్త చనిపోయిన సంఘ సభ్యురాలికి ఇవ్వాలని పట్టు పట్టి అధికార పార్టీకి చెందిన రాజకీయ నాయకుల వద్దకు వెళ్లి మున్సిపల్ అధికారులపై వత్తిడి తెచ్చారు దీనితో మునిసిపల్ అధికారులు ఉన్నవాటిని తీయడం కుదరదు ఇతర ప్రొడక్ట్స్ కానీ స్టాల్స్ కానీ ఏర్పాటు చేసుకుంటే సహకరిస్తామని చెప్పిన వినకుండా మునిసిపల్ ఆఫీస్ ముందు బైఠాయించి వినతి పత్రం సమర్పించి ప్రజావాణిలో దరఖాస్తు చేయడానికి జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి డి ఆర్ సి సి మేము ఎంపిక చేసిన వారికే డిఆర్సిసి కేంద్రాన్ని ఇవ్వాలని మెప్మా పిడి వద్ద డిమాండ్ చేశారు. వివరాలు తెలుసుకున్న అడిషనల్ కలెక్టర్ ఫిర్యాదు తిరస్కరించినట్లు సమాచారం.

# పండ్ల గోదాం పై ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీ





## - అరటి పండ్ల గోదాంను సీజ్ చేసిన అధికారి

**మెట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 21 :**మెట్ పల్లి పట్టణం సీఎంఎస్ గోదాం వద్ద గల పండ్ల గోదం పై ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ నిర్వహించి గోదాంలో గల అరటి పండ్ల కు అవగాహన లేక మోతాదుకు మించి కెమికల్స్ వాడుతున్నారని ఇట్టి గోదాంకు ఫుడ్ లైసెన్స్ లేదని గోదాంలో గల మూడు చంబర్లను సీజ్ చేశారు సహజ సిద్ధంగా పక్వానికి వచ్చే అరటి పండ్లను మోతాదుకు మించి ఇతనల్ వాడడం వల్ల ముఖ్యంగా పసి పిల్లలకు ముసలి వాళ్లకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఇలాంటి అనుమతి లేకుండా కోడిగుడ్డు పండ్ల గోదాం లో నిల్వ చేస్తున్నారని గోదాం నిర్వాహకులను ప్రశ్నించగా సరియైన సమాధానం ఇవ్వడంలేదని అన్నారు జిల్లాలో గల ప్రతి పండ్ల గోదామును తనకి నిర్వహిస్తామని మెట్ పల్లి పట్టణంలో ఫిర్యాదు రావడం తో పండ్ల గోదాము సీజ్ చేసి శాంపూల్స్ ల్యాబ్ కు పంపిస్తున్నామని ల్యాబ్ రిపోర్టు వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని చెప్పారు

# సంసార వృక్షఫలం మోక్షమే!

భగవంతుడు ఈ శరీరాన్ని ఎందుకిచ్చాడనే అసహనంతో ప్రశ్నించేవాళ్లు చాలామంది ఉంటారు. ఈ శరీరం అనేది లేకపోతే ఏ కష్టాలూ ఉండవని వారి తలంపు. అటువంటి వారికి శరీరం విలువ తెలియదనే చెప్పాలి. జన్మలలో మానవజన్మ ఉత్తమమైంది. నిజానికి భగవంతుడు జీవులను ఉద్దేశించి 'మీకే జన్మ కావాలని' అడిగితే ఆయనను 'మానవజన్మ ఇమ్మని' కోరుతాం. ఆశ్చర్యం ఏమంటే, భగవంతుడు మొదట మానవుడినే సృష్టించినట్లు వేదాది గ్రంథాలు చెబుతున్నాయి. 'యః ఈశే అస్య ద్విపదః చతుష్పదః (23-3)' అన్నది యజుర్వేదం. రెండు పాదాలుగల ఉత్తమజన్మ మానవజన్మే. ఆ తర్వాతనే నాలుగు పాదాలు, అంతకంటే ఎక్కువ పాదాలుగల జన్మలు కలిగాయి. జీవకోటికి సుఖదుఃఖాలు అనుభవించడానికే సృష్టి ఉద్దేశితమైంది. మానవ శరీరం సృష్ట్యాదిలో భగవంతుని కరుణతో అయాచితంగా లభించిందే. బుద్ధిమంతులైన మానవులు సృష్టిగతమైన ఈ రహస్యాన్ని తెలుసుకొని వ్యవహరిస్తారు. మానవ శరీరం ఎంతో పుణ్యం చేస్తేగాని లభించదని మనందరికీ తెలుసు. కానీ, మొదట అయాచితంగా భగవంతుడు దాన్ని మనకు ఇచ్చిన విషయమే మన గ్రహింపులోకి రాదు. భగవంతుడే సృష్టికర్త. అతడు యజుర్వేదంలో (స ఓతశ్చ ప్రోతశ్చ విభూః ప్రజాసు. 32-8) చెప్పినట్లు అన్నింటిలోను ఓత ప్రోతమై ఉన్నాడు. ఇక్కడ 'అన్ని' అంటే సర్వ పదార్థాలని భావించాలి. మరి, సృష్టికంటే ముందు 'అతడొక్కడే ఉన్నాడా? అతనిలో ఏమీ లేవా?' అనే ప్రశ్న కలుగుతుంది. దానికి సమాధానం 'ఛాందోగ్యోపనిషత్తు'లో ఉంది. 'సదేవ సౌమ్యేదం అగ్ర ఆసీదేక మేవా ద్వితీయమ్' (6-2-1). సృష్టికంటే ముందు భగవంతుడు ఒక్కడే ఉన్నాడు. అతడు అద్వితీయుడు అనే విషయం 'సత్' పదం వల్ల తెలుస్తున్నది. భగవంతుడు సూక్ష్మ పదార్థాలలోకెల్లా సూక్ష్మమైనవాడు. కనుకనే అంతటా వ్యాపించి ఉన్నాడు. పరమాణువులు సూక్ష్మమైనవి. అవి జ్ఞానం లేనివి. జీవులు వాటికంటే సూక్ష్మమైనవి. అవి జానం కలిగినవి. పరమాణువులకంటే, జీవులకంటేకూడ సూక్ష్మమైనవాడు భగవంతుడు.

'ముండకోపనిషత్తు' దీనిని ధ్రువపరుస్తున్నది. 'సూక్ష్మాచ్చ సూక్ష్మాతరం విభాతి' (3-1-7). సూక్ష్మమైన ప్రకృతిని నామరూప జగత్తుగా మార్చినవాడు భగవంతుడే. శరీరధారియైన జీవునికే రూపం, నామం లభిస్తాయి. నిజానికి జీవుడు అణువుకంటే సూక్ష్మమైనవాడు కనుక, అతనికి రూపం లేదు. శరీరంలోకి ప్రవేశించేంత వరకు పేరుకూడా లేదు. ఆత్మజ్ఞానం లేకపోవడం వల్ల తానే శరీరంగా భావించినప్పుడు, శరీరసుఖం కోసం కర్మలు చేస్తూ జన్మలు ఎత్తుతుంటాడు మానవుడు.

# సర్వ విఘ్నోప శాంతమూర్తి!

'ఓం గణానాం త్వా గణపతిగ్ం
హవామహే కవిం కవీనా ముపమశ్ర వస్తమమ్
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత
ఆ నః శృణ్వన్నూతిభిస్సీద సాదనమ్.
ఓం మహా గణపతయే నమః.
– గణపతి స్తోత్రం

'దేవగణాలకు అధిపతివైన గణపతీ! నిన్ను స్తుతిస్తూ ఆహ్వానిస్తున్నాం. మేధావులలో మేధావిగా, ఉన్నతులలో అత్యున్నతమైన వాడివిగా, వేదాలకు ఆద్యునివిగా నిన్ను ఆరాధిస్తున్నాం. మా వినతులను ఆలకించి మమ్ము కటాక్షించ వలసిందిగా ప్రార్థిస్తున్నాం. నీకు నమస్కారం...'

ప్రస్తుత శ్వేత వరాహ కల్పంలో పేర్కొన్న విధంగా వినాయకుని పుట్టుక భాద్రపద శుద్ధ చవితి రోజున జరిగింది. పార్వతీదేవి తను అభ్యంగన స్నానం చేస్తూ, శరీరంపై ఉన్న మట్టితో చేసిన ఆకృతికి ప్రాణం పోసింది. అతనిని ద్వారానికి కాపలా పెట్టడం, అది తెలియక వచ్చిన శంకరుడు, తనను అడ్డగించిన ఆ బాలుని తలను ఖండించడం, తిరిగి పార్వతి ప్రార్థనను అనుసరించి గజముఖాన్ని అమర్చి ప్రాణం పోయడం... వినాయకుని పుట్టుక ఇతివృత్తంగా చెప్పబడింది. అందుకే, భాద్రపద శుద్ధ చవితిని వినాయకుని పుట్టిన రోజుగా జరుపుకుంటున్నాం. అలాగే, భాద్రపద బహుళ చతుర్థిని ఆయనకు గణాధిపత్యం లభించిన రోజుగా జరుపుతున్నాం.

### పుట్టుకలోనే పృథ్వీతత్తం!

పార్వతీ దేవి శరీరపు మట్టినుండి వినాయకుడు ఆవిర్భవించాడు. ఈ కారణంగా వినాయకుని అర్చన సమయంలో 'మట్టి విగ్రహాన్ని' అర్చించడమే ఉత్తమంగా శాస్త్రాలు చెబుతున్నాయి. పార్థివ (మట్టి) గణపతిని పార్వతికూడా శ్రావణ శుద్ధ చతుర్థి నుండి భాద్రపద శుద్ధ చతుర్థి వరకు అర్చించినట్లుగా 'గణేశ పురాణం'లో పేర్కొన్నది. అంతేకాక, గణపతిది పృథ్వీ తత్త్వం. కాబట్టి, మట్టి విగ్రహాన్నే ఆరాధించాలని పురాణాలు చెపుతున్నాయి. 'ఆదౌ పూజ్యో గణాధిపః'. ఏ శుభ కార్యం సంకల్పించినా కార్య నిర్వహణలో ఎదురయ్యే విఘ్నాలను తొలగించే వానిగా ముందుగా వినాయకుడిని అర్చిస్తుంటాం. అతడే అగ్రపూజలు అందుకోవడం సంప్రదాయంగా వస్తున్నది. సృష్టి కార్యాన్ని ప్రారంభించే సమయంలో బ్రహ్మ ముందుగా గణపతిని పూజించినట్టు ఋగ్వేదాన్ని ఉదహరిస్తూ చెపుతారు. పురాణాల ప్రకారం విజ్ఞానానికి, తేజస్సుకు ప్రతీకగా గణపతిని చెపుతారు. పంచమ వేదంగా ప్రసిద్ధమైన 'మహాభారతాన్ని' వేద వ్యాసుడు చెపుతుండగా గణపతి లిఖించాడని చెప్పబడింది.

### సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపం

గణం అంటే సమూహం. గణాలతో నిండి వున్న ఈ సమస్త విశ్వానికి అధిపతి గణపతి. అలాగే, అహంకారానికి ప్రతీక అయిన 'ఎలుక'ను శాసించి వాహనంగా చేసుకున్న గణపతిని, మహా గణపతి, హరిద్రా గణపతి, స్వర్ణ గణపతి, ఉచ్ఛిష్ట గణపతి, సంతాన గణపతి, నవనీత గణపతి అని 6 రూపాల్లో పూజిస్తారు. 'గణపతి అథర్వ శీర్షం' ఆయన్ని పరబ్రహ్మగా చెపుతుంది. 'నమస్తే గణపతయే... నీ ముందు అహంకార రహితమైన నా మనస్సును సమర్పిస్తున్నాను. హే గణపతీ! ఏదైతే సనాతనమో, ఏదైతే ఆది అంత్యాలు లేనిదో, అనిర్వచనీయమో, భావానికీ శబ్దానికీ అతీతమైందో 'అది' నీవే అయి ఉన్నావు. అన్నింటికీ కర్తవు, ధరించే వానివి, లయం చేసుకునే వానివి నీవే. నీవే బ్రహ్మమూ, సత్యానివీ. నీకు నమస్కరిస్తున్నాను. సకల వాక్సంబంధిత శక్తివి, జ్ఞానమూర్తివి, ఆనంద మయునివి నీవే. పరబ్రహ్మం, శాశ్వతమైన వానివి నీవే. ప్రత్యక్ష పరబ్రహ్మవూ నీవే. నీవే జ్ఞానానివి, నీవే విజ్ఞానానివి' అంటున్నది 'గణపతి అథర్వ శీర్షోపనిషత్తు'.



ఏకదంతుడు, నాలుగు చేతులలో పాశం, అంకుశం, దంతం (ఇది ఏనుగు దంతం, త్యాగానికి ప్రతీక), అభయ ముద్రను ధరించిన వాడు, ఎలుక వాహనాన్ని కలిగినవాడు, పెద్ద పొట్టను కలిగి వున్నవాడు, చాటల లాంటి చెవులను కలిగిన వాడు, రక్తవర్ణ వస్త్రాలను ధరించినవాడు, ఎర్రనైన సుగంధాలను పులుముకున్న శరీరం కలిగినవాడు, ఎర్రని పుష్పాలతో చక్కగా పూజింపబడేవాడు, భక్త కోటిపై అమితమైన అనుకంప (దయ) కలిగినవాడు ఎవరోకాదు, గణపతియే. ఇంతేకాదు, భగవంతుడైనవాడు, ఈ జగత్తుకు కారణమైనవాడు, అచ్యుతుడు (జారిపోని వాడు), సృష్టి ఆదిలోనే ఆవిర్భూతుడు, ప్రకృతి పురుషులకు కూడా పరమమైనవాడు ఇన్ని రకాలుగా ఎవరైతే ఉన్నాడో... ఆ మహా గణపతిని నిత్యం ఎవరైతే ధ్యానిస్తారో, వారు యోగులలో శ్రేష్ఠులుగా చెప్పబడతారు.

### ధర్మార్థ కామమోక్షాలకు ప్రతీక!

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే?

తెలుపు స్వచ్ఛతకు, సత్త్వగుణానికి చిహ్నం. ఆకాశమంతటా నిండి వున్నవాడు. సర్వవ్యాపకత కలిగినవాడు. చంద్రుని వంటి లేదా స్వచ్ఛమైన వర్ణం (యశస్సు) కలిగినవాడు, కాలస్వరూపుడు. నాలుగు దిక్కులను భుజాలుగా కలిగినవాడు. అవి శక్తికి నిదర్శనాలు. కాబట్టి, సృష్టిని ధరించి, భరించగలిగిన వాడు గణాధిపతి. నాలుగు భుజాలూ ధర్మార్థ కామమోక్షాలకు ప్రతీక. నిర్మలమైన (సంతుష్టమైన) ముఖం కలవాడు. తనను ధ్యానించడంతోనే అన్ని అడ్డంకులు తొలగిపోతాయి. అతనిని అద్భుత మూర్తిగానే కాక ఆద్యమూ, సర్వవ్యాపితమూ, సర్వజ్ఞానయుతమూ, సర్వశక్తి సమన్వితమూ అయిన అనంత శక్తిని సకల విఘ్నాలు శాంతింపచేయడానికి ప్రార్థించే విధానమిది. ఇది మన సంస్కృతిలోని ఉదాత్తతను తెలుపుతుంది.

### ఆ విజయం వెనుక...

వినాయకుడు, కుమారస్వామి ఇరువురూ శివపార్వతుల సంతానం. వారిలో ఒకరిని గణాలకు అధిపతిని చేయాలని భావించారు. పిల్లలిరువురూ ఆ పదవి తమకే కావాలని కోరుకున్నారు. అంతర్గతమైన స్పర్ధ వారిమధ్య నెలకొన్నది. అంతర్గత వైరుధ్యాలు, స్పర్ధలు బయటకు రావాలి, వాటిని మూలాలలో పరిష్కరించుకోవాలి. దానితో శాంతి అభ్యుదయం కలుగుతుంది. సాధారణంగా తల్లి బలహీనుని ఆదరిస్తుంది. తండ్రి సమర్థుని వైపు చూస్తాడు. పార్వతికి గణపతిలోని లోపాలు తెలుసు కాబట్టి, అతనికి ఈ పదవి రావాలని అనుకున్నది. శివునికి కుమారస్వామి సామర్థ్యం తెలుసు కనుక, అతనికి ఈ పదవిని ఇవ్వాలనుకున్నాడు. ఎవరైనా తమ సత్తా నిరూపించుకొని పొందాల్సిన పదవిని అందుకు విరుద్ధంగా 'పంచడం' సమంజసం కాదు. అయాచితంగా వచ్చిన ఏ ఫలితమైనా విలువను పొందదు. స్పర్థతో తమ అర్హతను నిరూపించుకోవడం ద్వారా స్థాయి ఉన్నతీకృతమవుతుంది. శ్రేష్ఠత గుర్తింపును, అంగీకారాన్ని పొందాలి. అందుకే, ఆ ఆదిదంపతులు ఆలోచించారు. వారికి ఒక పరీక్షను పెట్టారు. ముల్లోకాలలో ఉన్న పుణ్యనదులలో మూడుసార్లు స్నానం చేసి ముందుగా ఎవరు వస్తారో వారికే గణాధిపత్యాన్ని ఇస్తామన్నారు. వెంటనే కుమారస్వామి తల్లిదండ్రులకు నమస్కరించి తన నెమలి వాహనంపై తీర్థయాత్రలకు వెళ్ళాడు. వినాయకుడు మాత్రం కండ్లు మూసుకొని ధ్యానించాడు. ఆ స్ఫురణతో, అంకిత భావంతో, సమర్పణా భావనతో తల్లిదండ్రులకు ముమ్మార్లు భక్తితో ప్రదక్షిణం చేసి సాష్టాంగంగా నమస్కరించాడు. దానితో అతనికి ముల్లోకాలలోని నదులలో స్నానం చేసిన ఫలితం వచ్చింది. అలా గణాధ్యక్షుడయ్యాడు! దీంతో లోకానికి కుమారస్వామి కష్టించి పనిచేసే విధానం, గణపతి బుద్ధి కుశలత, చురుకుదనాలు నిరూపితమైనాయి. ఇవాళ భౌతిక విజయాలకు ఈ రెండూ అవసరమే. అలాగే, ఆధ్యాత్మిక సాధనలో కష్టమైనా సాధన చేయడం తప్పనిసరి. కనుక, అవరోధాలను అన్నింటినీ దూరం చేసుకోవాలి. అందుకు గణపతే శరణ్యం! ఈ పండుగలోని పరమార్థాన్ని, గణపతి తత్తంలోని అంతరార్థాన్ని తెలుసుకొని నిత్య జీవితంలో చురుకుగా ఉండటం, సృజనాత్మకంగా పనిచేయడం, సమర్థతను ప్రదర్శించుకోవడం వంటి వాటివల్ల ఐహిక ఆధ్యాత్మిక మార్గాలలో మనం విజయం సాధించగలుగుతాం. అందుకే, ఎప్పుడూ వచ్చే వినాయక చవితి అయినా, ఎప్పటికపుడు కొత్తగా ఆరాధించడం ద్వారా ఆత్మసంతృప్తిని పొందుతాం.

### సకల విద్యలు, సంపదలు!

ఐహిక కార్యంలో విజయమైనా, ఆధ్యాత్మిక లక్ష్యం చేరుకోవాలన్నా రెండు ప్రధానాంశాల తోడ్పాటు మనకు కావాలి. ఒకటి బుద్ధి, రెండవది సిద్ధి. విచక్షణ కలిగి, వివేచన చేయగలిగిన 'బుద్ధి'ని సాధించిన వ్యక్తికి కార్య'సిద్ధి' కలుగుతుంది. ఈ రెంటినీ అనుగ్రహించ గలిగిన దైవమే వినాయకుడు. ఎవరు ఇవ్వగలరు? ఉన్నవాడే ఇవ్వగలుగుతాడు. అందుకే, వినాయకునికి ఇరువురు భార్యలను చూపించారు. వారే బుద్ధి (సరస్వతికి ప్రతీక), సిద్ధి (లక్ష్మికి ప్రతీక). గణేశుడి ఆరాధనవల్ల సాధకునికి కలిగే ప్రయోజనాలు కూడా రెండు. ఒకటి క్షేమం. రెండవది లాభం. ఈ రెంటినే ఆయనకు ఇరువురు కుమారులుగా సూచించారు.